:: సుందరకాండ పఠనం – శ్రీ రామాష్టకమ్ – 01.12.2020 ::

01. పల్లవి : కలశాపురము కాడ గంధపు మాకుల నీడ ।
అలరేవు మేలు మేలు హనుమంతరాయ ॥ ॥ కలశాపురము ॥

02. చరణం : సంజీవి కొండదెచ్చి సౌమిత్రి బ్రతికించితి ।
భంజించితి వసురుల బలువిడిని ।
కంజాప్తకుల రాఘువుని మెప్పించితివి ।
అంజనీ తనయా ఓ హనుమంతరాయ ॥ ॥ కలశాపురము ॥

03. చరణం : లంక సాధించితివి నీ లావులెల్ల జాపితివి ।
కొంకొక రాముని సీత గూర్చితివి ।
లంకెల సుగ్రీవునికి లలిప్రధానివైతివి ।
అంకెలల్ల నీకు చెల్లె హనుమంతరాయ ॥ ॥ కలశాపురము ॥

04. చరణం : దిక్కులు గెలిచితివి ధిరతపూజ గొంటివి ।
మిక్కిలి ప్రతాపాన మెరసితివి ।
ఇక్కువతో శ్రీ వేంకటేశు బంటవైతివి ।
అక్కసపు మహిమల ఓ హనుమంతరాయ ॥ ॥ కలశాపురము ॥

\- \- \-